# GIET SCHOOL OF PHARMACY

(SRI KOUNDINYA EDUCATIONAL SOCIETY)

(Affilliated to Andhra University, Approved by AICTE & PCI)

NH-16, Chaitanya Knowledge City, RAJAMAHENDRAVARAM - 533 296. E.G.District., (A.P.)

NAAC ACCREDITED Tel : 0883 - 2484444, E-mail : gietpharmacy@gmail.com, Website : www.gietpharmacy.in

## ACADEMIC YEAR 2019-2020

**Andhra University NSS Awards**

**Date: 24.09.2019**



**Received Andhra University Best NSS Programme Officer Award -2019 from Prof PVGD Prasad Reddy, Vice Chancellor, Andhra University, Vizag**

# GIET SCHOOL OF PHARMACY

(SRI KOUNDINYA EDUCATIONAL SOCIETY)

(Affilliated to Andhra University, Approved by AICTE & PCI)

NH-16, Chaitanya Knowledge City, **RAJAMAHENDRAVARAM** - 533 296. E.G.District., (A.P.)

Tel : 0883 - 2484444, E-mail : gietpharmacy@gmail.com, Website : www.gietpharmacy.in

NAAC ACCREDITED



**K.Nirmala Hyma & Ch.Shiva Sankar Received Andhra University Best NSS Volunteer Awards-2019**

# GIET SCHOOL OF PHARMACY

(SRI KOUNDINYA EDUCATIONAL SOCIETY)
(Affilliated to Andhra University, Approved by AICTE & PCI)
NH-16, Chaitanya Knowledge City, RAJAMAHENDRAVARAM - 533 296. E.G.District., (A.P.)
Tel : 0883 - 2484444, E-mail : gietpharmacy@gmail.com, Website : www.gietpharmacy.in

NAAC ACCREDITED

ఈనాడు
epaper.eenadu.net



షేక్ మీరా



సీహెచ్ శివశంకర్



కె.నిర్మల హైమా

## ఎన్ఎస్ఎస్ పురస్కారాలు ప్రదానం

రాజానగరం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలో ఉత్తమ ఎన్ఎస్ఎస్ పీవోగా గైట్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ పీవో షేక్ మీరా ఎంపికయ్యారు. ఉత్తమ వాలంటీర్లుగా సీహెచ్ శివశంకర్, కె.నిర్మల్ హైమా జిల్లా స్థాయిలో ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో వర్సిటీ వీసీ జి.ప్రసాదరెడ్డి నుంచి వీరు పురస్కారాలు అందుకున్నారు.

Date : 26/09/2019 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI, RAJANAGARAM )
PageNo : Page 02




GIET Pharmacy School NSS programme officer Sheikh Meera and NSS volunteers seen with best programme and best volunteer awards obtained in connection with NSS golden jubilee celebrations

# GIET bags many NSS awards

HANS NEWS SERVICE

**Rajamahendravaram:** GIET School of Pharmacy's NSS unit has bagged many awards in connection with the golden jubilee celebrations of NSS conducted by Andhra University at Visakhapatnam. Andhra University Vice-chancellor Prof G Prasad Reddy distributed awards to NSS programme officer and volunteers.

GIET School of Pharmacy NSS programme officer Sheik Meera bagged the best programme officer at the University level, student C Shiva Shankar as best volunteer at the University level and K Nirmala Hyma as best volunteer at the district-level.

Vice-principal Dr S Ramachandran, Prof Sundar and Prof R Vijaya Lakshmi congratulated the award winners.


THE HANS INDIA Thu, 26 September 2019
https://epaper.thehansindia.com/c/44015650

# GIET SCHOOL OF PHARMACY

(SRI KOUNDINYA EDUCATIONAL SOCIETY)

(Affilliated to Andhra University, Approved by AICTE & PCI)

NH-16, Chaitanya Knowledge City, **RAJAMAHENDRAVARAM** - 533 296. E.G.District., (A.P.)

**NAAC ACCREDITED** Tel : 0883 - 2484444, E-mail : gietpharmacy@gmail.com, Website : www.gietpharmacy.in

## గైట్ ఫార్మసీకి మూడు ఎన్ఎస్ఎస్ అవార్డులు




**అవార్డు గ్రహీతలను అభినందిస్తున్న కళాశాల సిబ్బంది**

వెలుగుబంద (రాజానగరం):ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలోని కళాశాలలకు ప్రకటించిన అవార్డులలో స్థానిక గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీకి మూడు ఎన్ఎస్ఎస్ అవార్డులు దక్కాయి. యూనివర్సిటీ స్థాయిలో బెస్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా షేక్ మీరా, బెస్ట్ వలంటీర్లుగా సీహెచ్.శివశంకర్, కె.నిర్మల హైమలు ఎంపికయ్యారు. మంగళవారం యూనివర్సిటీలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ డే వేడుకలలో వీసీ ఆచార్య జి.ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డులను ప్రశంసాప్రతాలను, అందుకున్నారు. హుదుద్ వంటి తుపానుల సమయంలోను, గోదావరి పుష్కరాలలో చైల్డ్ హెల్ప్ లైన్ ద్వారాను, గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించడంలోను, వాయు కాలుష్యాలను నివారించుటలో భాగంగా మొక్కలు నాటి, ప్రజల్లో చైతన్యాన్ని తీసుకురావడంలోను తమ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా చేపట్టిన వివిధ సేవ కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డులు వరించాయని అవార్డు గ్రహీతలు తెలిపారు. ఈ సందర్భంగా బోధన, బోధనేతర సిబ్బందికి వారికి అభినందనలు తెలియజేశారు.

సాక్షి Thu, 26 September 2019
https://epaper.sakshi.com/c/44031154

## గైట్ ఫార్మశీ విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ పురష్కారాలు




**రాజానగరం సెప్టెంబరు 25,ప్రభాతవార్త**

గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మశీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎస్కె మీరా, సిహెచ్ శివశేఖర్, హెచ్ నిర్మాళాహేమాలకు ఉత్తమ సేవా పురష్కారం అందజేశారు. ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా సంస్థ ఏర్పడి 50 ఏళ్ల పూర్తైన సందర్భంగా విద్యార్థులకు ఈ పుష్కారాలు అందజేయడం జరిగింది. ప్రకృతి విపత్తులైన హుద్‌హూద్ తుఫాన్, గోదావరి పుష్కరాల్లో సహాయం, చినా ్నరులకు సహాయం చేయడం తదితర కార్యక్రమాలతోపాటు దత్తత తీసుకున్న గ్రామాల్లో ప్రజలకు వ్యాధులపై అవగాహనా ర్యాలీలు, రక్తదాన సిభిరాలు, మెక్కలు నాటడం, ఇంకుడు గుంటలు పర్యవేక్షణ తదితర వాటిని పరిగణలోకి తీసుకుని ఇవి చేసిన సేవలకు ఈ పుష్కారాలు వారికి అందజేశారు. అవార్డు గ్రహీతలను వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రామచంద్రరన్ అభినందించారు.

Scanned with CamScanner

**I Volunteer Awards**

**Date 14.02.2020**




**Shaik Meera NSS P.O Received Volunteer Hero Award-2020 from Krishna Iyaggar Retired IAS**




**Ch.Shiva Sankar Received Volunteer Youth Champion Award-2020 from United State Delegate**

# GIET SCHOOL OF PHARMACY

(SRI KOUNDINYA EDUCATIONAL SOCIETY)

(Affilliated to Andhra University, Approved by AICTE & PCI)

NH-16, Chaitanya Knowledge City, **RAJAMAHENDRAVARAM** - 533 296. E.G.District., (A.P.)

NAAC ACCREDITED Tel : 0883 - 2484444, E-mail : gietpharmacy@gmail.com, Website : www.gietpharmacy.in



ఈనాడు

epaper.eenadu.net





వాలంటీర్ హీరో విభాగంలో పురస్కారాన్ని అందుకుంటున్న షేక్‌మీరా

## కొవ్వూరు వాసి షేక్‌మీరాకు అరుదైన ప్రశంస

**కొవ్వూరుపట్టణం, న్యూస్‌టుడే:** సామాజిక బాధ్యతను అలవర్చి ప్రజా చైతన్యాన్ని పెంచే పథకాలను విస్తృతం చేస్తున్న జాతీయ సేవా పథకం(ఎన్.ఎస్.ఎస్.) పీవో షేక్‌మీరా అరుదైన పురస్కారాన్ని అందుకున్నారు. కొవ్వూరు పట్టణానికి చెందిన మీరా ఈనెల 14, 15 తేదీల్లో ఐ వాలంటీర్ ఆర్గనైజేషన్(ముంబయి) నిర్వహించిన సదస్సుకు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన జల్‌శక్తి అభియాన్, పోషణ్ అభియాన్, స్వచ్ఛతకి సేవా పథకాలపై 2019 ఏడాదిలో 40కి పైగా అవగాహన, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించిన నేపథ్యంలో వాలంటీర్ హీరో విభాగంలో ప్రోత్సాహక బహుమతి అందుకున్నారు. చెన్నైలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారిణి చంద్రఅయ్యంగార్ చేతుల మీదుగా బహుమతి, ప్రశంసాపత్రాన్ని తీసుకున్నారు. షేక్‌మీరా మాట్లాడుతూ సేవా దృక్పథంతో నిర్వహించే కార్యక్రమాలు, అవగాహన సదస్సులు ప్రామాణికంగా దేశస్థాయిలో 8 మందిని చెన్నై సదస్సుకు ఆహ్వానించారన్నారు. తాను రాజమహేంద్రవరం గైట్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. అధికారిగా పనిచేస్తున్నానని, ప్రజా చైతన్యంతోనే సమాజాభివృద్ధి సాధ్యమని తెలిపారు.


Date : 17/02/2020 EditionName : ANDHRA PRADESH( WEST GODAVARI, KOVVURU ) PageNo : Page 05

GIET SCHOOL OF PHARMACY
(SRI KOUNDINYA EDUCATIONAL SOCIETY)
(Affilliated to Andhra University, Approved by AICTE & PCI)
NH-16, Chaitanya Knowledge City, **RAJAMAHENDRAVARAM** - 533 296. E.G.District., (A.P.)
NAAC ACCREDITED
Tel : 0883 - 2484444, E-mail : gietpharmacy@gmail.com, Website : www.gietpharmacy.in

# సేవలకు పురస్కారం



**వలంటీర్ హీరో అవార్డు అందుకుంటున్న షేక్ మీరా**



**యూత్ చాంపియన్ అవార్డు అందుకుంటున్న శివశంకర్**

వెలుగుబంద (రాజానగరం): స్థానిక గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ పీఓ షేక్ మీరాకు, వలంటీర్ సీహెచ్.శివశంకర్‌లకు సేవా పురస్కారాలు లభించాయి. ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అందించిన సేవలకు గుర్తింపుగా 'ఐ వలంటీర్ నాన్ ప్రాఫిట్' స్వచ్ఛద సంస్థ 'వలంటీర్ అవార్డ్స్–2020' పేరిట ఈ పురస్కారాలు అందజేసింది. ముంబైలో సోమవారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో 'వలంటీర్ హీరో' అవార్డును షేక్ మీరాకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చంద్ర అయ్యంగార్, 'యూత్ చాంపియన్' అవార్డును శివశంకర్‌కు యూఎస్ ప్రతినిధి లోరెన్ థాయ్ చేతుల మీదుగా అందజేశారు.

సాక్షి
Tue, 18 February 2020
https://epaper.sakshi.com/c/49112676

**National Integration Camp, Hazirabagh, Jharkhand**

**Date: 28.02.2020 to 05.03.2020**




**Ch.Shiva Sankar student of B.Pharm Participated in NIC Hazirabagh,**

**Appreciated by Dr M.D.Dhanaraju, Principal of GIET School of Pharmacy**




వలంటీర్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ధనరాజు

## ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ ప్రతిభ

**రాజానగరం, మార్చి 9:** తమ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ జాతీయ సమైక్యత శిబిరంలో ప్రతిభ కనబర్చినట్లు గైట్ ఫార్మసీ కళాశాలలోని ఎన్‌ఎస్‌ఎస్ పీవో షేక్ మీరా తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గైట్ ఫార్మసీ కళాశాలలోని ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ సీహెచ్ శివ శంకర్ ఆంధ్రా యూనివర్శిటీ తరపున జార్ఖండ్ రాష్ట్రంలోని ఆచార్య వినోబాబావే విశ్వవిద్యాలయంలో గతనెల 20 నుంచి ఈ నెల 5 వరకు జరిగిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, ఆచార సంప్రదాయాలు, కళలు, సంఘ సంస్కర్తల గొప్పతనాన్ని చెప్పి ప్రతిభ కనబర్చాడన్నారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం.డి.ధనరాజు, అధ్యాపకులు అభినందించారు.


ఆంధ్రజ్యోతి ABN We Report You Decide Tue, 10 March https://epape

ఈనాడు

epaper.eenadu.net


## జాతీయ సమైక్యత సదస్సులో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ ప్రతిభ

రాజానగరం, న్యూస్‌టుడే: ఝార్ఖండ్‌లోని హజారీబాగ్‌లో గల ఆచార్య వినోబాభావే విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి అయిదోతేదీ వరకు ఎన్‌ఎస్‌ఎస్ జాతీయ సదస్సు నిర్వహించారని స్థానిక గైట్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.డి ధనరాజు తెలిపారు. తమ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీరు సీహెచ్. శివశంకర్ ఆంధ్రా విశ్వవిద్యాలయం తరపున ఈ సదస్సులో పాల్గొని ప్రతిభ ప్రదర్శించాడని ఆయన సోమవారం విలేకరులకు వెల్లడించారు. ఆ సదస్సులో ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, ఆచార సంప్రదాయాలు, కళలు, సంఘ సంస్కర్తల గొప్పతనాన్ని చాటిచెప్పి చక్కటి ప్రతిభను కనబరచడంతో శివశంకర్ ఉత్తమ బహుమతి అందుకున్నాడని వివరించారు. ఈ సందర్భంగా శివశంకర్‌ను ప్రిన్సిపల్ ధనరాజు, ఎన్‌ఎస్‌ఎస్ పీవో షేక్ మీరా, ఇతర అధ్యాపకులు జ్ఞాపికతో సత్కరించారు.



శివశంకర్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్, పీవోలు


Date : 10/03/2020 EditionName : ANDHRA PRADESH
( EAST GODAVARI, RAJANAGARAM ) PageNo : Page 01